www.asthram.com
RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

గురువారం
7 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 9 పేజీలు : 08 వెల:2/-

## రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం..!




ఆర్‌బీఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటిస్తూ, ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. రెపో రేటులో ఎటువంటి మార్పు చేయలేదని అన్నారు. అంటే ఆర్‌బిఐ రెపో రేటు 5.50 శాతం వద్దే ఉంటుంది. ఊహించినట్లుగానే ఆగస్టు పాలసీ సమావేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ అదే నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడుసార్లు వడ్డీ రేట్లను తగ్గించిన తర్వాత ఈసారి రేటు కోతను స్తంభింపజేయాలని ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయించింది. ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్.. ఈసారి మాత్రం ఆలోచించి అడుగులు వేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీ రేట్లను యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది.

## సమస్యల సుడిగండంలో
# గులాబీ దళపతి?



- ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు.
- పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు.
- ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా చేస్తున్నాయి.

హైదరాబాద్

ఓటమి పాలైన తర్వాత జరిగిన వరుస పరిణామాలు కేసీఆర్ కు పెద్ద తలనొప్పిగా మారాయి. ఓటమి షాక్ లో నుంచి తేరుకునే లోపే ప్రమాదవశాత్తు పడి కాలు విరగడం, తరువాత లిక్కర్ కేసులో కూతురు కవిత జైలు పాలు కావడం, కొడుకు కేటీఆర్ కార్ రేసు కేసులో, తాను, తన మేనల్లుడు హరీష్ రావు కాళేశ్వరం కేసులో విచారణ ఎదుర్కోవాల్సి రావడం ఒక వంతైతే మరోవైపు ఇంట్లో అంతకలహాలు పార్టీలో లుకలుకలు కేసీఆర్ ను కలవరపెడుతున్నాయి. ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు. పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు. తాజాగా కాళేశ్వరం పై వచ్చిన ఘోష్ కమిషన్ విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం ఏ విధంగా చర్యలకు ఉపక్రమిస్తుందనే విషయంలో ఎటుపాలుపోని స్థితిలో ఉన్నట్లు - మిగతా3లో



## ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా

- కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే
- బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుంది
- బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోంది
- కేంద్రమంత్రి బండి సంజయ్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం



## ఎంఎస్ఎంఈ రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రం

- మధిర నియోజకవర్గంలో రెండు పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహాయం అందించండి
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం
- కేంద్ర మంత్రి జితేంద్ర మాంజిని కలిసి విజ్ఞప్తి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ

తెలంగాణ రాష్ట్రం ఎంఎస్ఎంఈ (మైక్రో, చిన్న మరియు మధ్యతరః పరిశ్రమల)రంగ అభివృద్ధిలో మరో అడుగు ముందుకు వేస్తోంది, రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రెండు కొత్త ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి జితన్ రామ్ మాంజీ కి వివరించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ మల్లు రవి , కలిసి విజ్ఞప్తి చేసి లేఖను అందించారు. ఎంఎస్ఎంఈ రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రంగా మారుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున, ఖమ్మం జిల్లా మధిర మండలంలోని యెండపల్లి, ఎర్రుపాలెం మండలంలోని రె మిడిచర్ల గ్రామాల్లో - మిగతా3లో



## చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు

- ‘గల్వాన్’ ఘటన తర్వాత తొలిసారి!
- తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు.
- ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం




## ఏఐతో ఉద్యోగాలు పోవు

- ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే అంతా ఆందోళన చెందుతున్నారు
- కానీ ఏఐ ప్రస్తుతం జరుగుతున్న పనిని మార్చేసి అందులో నూతనత్వం తీసుకు వస్తుంది
- భవిష్యత్తులో ఏఐ కారణంగా భవిష్యత్తులో మూడు ప్రధాన కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి



## రాజకీయ పోరాటాల కోసం
# కోర్టును వాడుకోవద్దు

- ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫోటోలు ఉండడం సర్వసాధారణమైన విషయం
- దానిని అనవసర రాద్దాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలి
- గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది

3



## ఉత్తరాఖండ్ జలప్రళయం..

- 28 మంది కేరళ పర్యాటకుల బృందం గల్లంతు
- ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు
- మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది.



## అందువల్లే మోదీ ట్రంప్ వ్యాఖ్యలకు అడ్డు చెప్పట్లేదు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారు
- రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయి

## రాహుల్ గాంధీని
# ప్రధాని చేస్తాం



- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తాం
- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దుతు ఇస్తుంది
- బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదు
- బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

ఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంత కదం తొక్కారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుకు ధర్నా చేపట్టారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చే వరకు వదలము అని నినదాలు చేశారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి.. రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. ఇంతవరకు రాష్ట్రపతి బిల్లును ఆమోదించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దుతు ఇస్తుందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల - మిగతా3లో



## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్

- బీసీ ధర్నాపై హరీశ్‌రావు సెటైర్లు
- ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు
- మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదు

హైదరాబాద్

బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. - మిగతా3లో

# రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫొటోలు ఉండడం సర్వసాధారణమైన విషయమని, దానిని అనవసర రాద్ధాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలని సుప్రీం కోర్టు బుధవారం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌నూ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది.
'స్టాలిన్ విత్ యూ(ఉంగలదాన్' కార్యక్రమం విషయంలో అన్నాడీఎంకేకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ ప్రకటనల్లో సీఎం ఫొటో, పేరు ఉండడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవంటూ బుధవారం స్పష్టం చేసింది. గతంలో మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పును కొట్టేసింది. అలాగే పిటిషనర్ అయిన అన్నాడీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు వీసీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధిస్తూ మందలించింది.
మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణ జరిపిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. సంక్షేమ పథకాల ప్రచారంలో సీఎం ఫొటో వాడడం తప్పేం కాదని స్పష్టం చేసింది. చాలా రాష్ట్రాల్లో ఇది జరుగుతోందని గుర్తు చేసింది. అలాగే గతంలో అన్నాడీఎంకే ప్రభుత్వం కూడా ఇదే తరహాలో పథకాలను కొనసాగించిన తీరుపైనా ప్రశ్నలు గుప్పించింది. ఈ క్రమంలో పిటిషనర్ అన్నాడీఎంకే నేత అయిన షణ్ముగంను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. బతికి ఉన్న వ్యక్తులతో పాటు మాజీ సీఎంలు, పార్టీ నేతలు, పొలిటికల్ పార్టీల పేర్లను సంక్షేమ పథకాలకు పెట్టొద్దని, అందుకు సంబంధించిన ఫొటోలను కూడా వినియోగించవద్దని గతంలో






షణ్ముగం పిటిషన్ ఆధారంగానే మద్రాస్ హైకోర్టు తీర్పు వెల్లడించింది. అయితే సుప్రీం కోర్టు మాత్రం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.. "కేవలం ఒక నేతను, ఒక పార్టీనే పిటిషనర్ లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశాలు మేం అర్థం చేసుకోగలం. ఒకవేళ రాజకీయ నిధుల దుర్వినియోగంపై గనుక పిటిషనర్ ఆందోళన చెందితే.. ఆ పథకాల విషయంలో ఆయన కోర్టును ఆశ్రయించొచ్చు. కానీ, ఆయన అలా చేయలేదు. పైగా తన అభ్యంతరాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లిన మూడు రోజులకే ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు. అందుకే కింది కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌నూ(ఇంకా విచారణ దశలో ఉంది కాబట్టి) మేమే కొట్టిపారేస్తున్నాం" అని సీజే బెంచ్ వ్యాఖ్యానించింది. వారం లోగా తాము విధించిన ఈ సొమ్మును ప్రభుత్వానికి జమ చేయాలని షణ్ముగాన్ని.. అదే సమయంలో ఆ సొమ్మును పేద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ పిటిషన్‌కు సంబంధించిన సుప్రీం కోర్టులో డీఎంకే ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ పీఎస్ రామన్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, డాక్టర్ ఏఎం సింఘ్వీలు హాజరయ్యారు. అన్నాడీఎంకే తరఫున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు.

# అందువల్లే మోదీ ట్రంప్ వ్యాఖ్యలకు అడ్డు చెప్పట్లేదు


**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్‌పై గణనీయంగా టారిఫ్‌లు పెంచుతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. వీటిపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా మోదీ చేతులు కట్టేశారంటూ ఎద్దేవా చేశారు. అమెరికాలో అదానీపై విచారణ జరుగుతుంది కాబట్టి.. టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారని రాహుల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మోదీ, అదానీ, అంబానీలను ఉద్దేశిస్తూ రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయని వ్యాఖ్యానించారు. మోదీ చేతులు కట్టేశారంటూ విమర్శించారు. రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండటంతో భారత్‌పై ట్రంప్ మండిపడుతున్నారు. ఇప్పటికే 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈక్రమంలోనే భారత్ మంచి భాగస్వామి కాదంటూ టారిఫ్‌లను గణనీయంగా పెంచుతానని మరోసారి హెచ్చరికలు చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. అమెరికా కూడా మాస్కో నుంచి దిగుమతులు చేసుకుంటున్న విషయాన్ని గుర్తుచేసింది. రసాయనాలు, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందని దుయ్యబట్టింది.



అలాంటప్పుడు భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం అని స్పష్టంచేసింది. మరోవైపు.. ట్రంప్ హెచ్చరికలపై మోదీ స్పందించకపోవడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్‌తో మోదీ కౌగిలింతల దౌత్యం కుప్పకూలిందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.

# ఆ ఓటర్ల వివరాలు వెల్లడించండి: ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే డిలీట్ చేసిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ సిర్ ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఓ కాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారం లోగా రిప్లై నమోదు చేయాలని, ఏడీఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏ విషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. డిలీటైన 65 లక్షల ఓటర్లు మరణించార లేక శాశ్వతంగా ఇండ్లు మారారా.. అన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఏడీఆర్ తన






అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.

# ఉచిత బస్సుల్లో చార్జీల వసూలా..?

**సామాజిక మాధ్యమాల్లో ఓ మహిళ పోస్ట్**

**తమిళనాడు ప్రభుత్వం వివరణ**

అన్నానగర్: తమిళనాడు ప్రభుత్వం 'విడియల్ ప్రయాణం' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా మహిళలు సాధారణ ఛార్జీల సిటీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఈ స్థితిలో మహిళలు ప్రయాణించడానికి ఛార్జీలు లేవని రాసి ఉన్న బస్సు నుంచి డబ్బు తీసుకొని పురుషులకు మహిళలకు టిక్కెట్లు ఇస్తున్నారు. ఇది ఏమిటి? అని ఓ మహిళ తన సోషల్ మీడియా పేజీలో టికెట్‌తో పోస్ట్ చేసింది. తిరుచ్చి నుంచి ముసిరి వరకు పురుషుడికి రూ. 42, ఇద్దరు వ్యక్తులకు రూ. 84 అని అందులో పేర్కొంది. చాలా మంది దీనిని షేర్ చేశారు. కొందరు తమిళనాడు ప్రభుత్వాన్ని కూడా విమర్శించారు. దీని తరువాత, తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ విషయంలో, తమిళనాడు ప్రభుత్వ అధికారిక సోషల్ మీడియా ఖాతా ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫీస్ ఓ పోస్ట్‌ను పోస్ట్ చేసింది. ఆ ఫొటోలో ఉన్న బస్సు విడియాల్



ట్రావెల్ స్కీమ్ కింద ఉన్న బస్సు కాదు. ఇది తిరుచ్చి నుంచి ముసిరికి వెళ్లే %-%4 సబర్బన్ బస్సు (నీలం రంగు). దీనికి ప్రయాణ రుసుము ఉంది. ఎలక్ట్రానిక్ టికెట్‌లో ప్రయాణికుల వివరాలు స్త్రీ అని కాకుండా పురుషుడు అని పేర్కొంటూ బస్సు కండెక్టర్ పొరపాటున టికెట్ జారీ చేశారని బిజినెస్ పార్టనర్‌షిప్ (సేలం సబర్బన్ బస్) డిప్యూటీ మేనేజర్ తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని అని సూచించారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు




**దిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.జ

## ఉత్తరాఖండ్ జలప్రళయం..



ఉత్తరాఖండ్ జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు. తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం 8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్టు లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## ఏఐతో ఉద్యోగాలు పోవు




**ముంబై :** కృత్రిమ మేధస్సు భవిష్యత్తులో ఉద్యోగాలను కష్టతరం చేస్తుందని చాలా మంది భావిస్తుంటే, ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా మాత్రం దీనిపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏఐ కేవలం ఉద్యోగాలను తీసివేయదని.. బదులుగా పని తీరును పూర్తిగా మెరుగు పరిచి.. సరికొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు. ఈ విషయమై ఆయన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ మార్పుకు అనుగుణంగా మనం సిద్ధంగా ఉండాలని, నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన యువతకు సూచించారు.ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా ఎక్స్ వేదికగా చేసిన తన పోస్ట్‌లో.. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే అంతా ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. కానీ ఏఐ ప్రస్తుతం జరుగుతున్న పనిని మార్చేసి అందులో నూతనత్వం తీసుకు వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ కారణంగా భవిష్యత్తులో మూడు ప్రధాన కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని స్పష్టం చేశారు. అందులో ఒకటి ప్రాంప్ట్ ఇంజనీర్, రెండోది ఏఐ ప్రొడక్ట్ మేనేజర్, మూడోది ఏఐ ఎథిక్స్ స్పెషలిస్ట్ అని తెలిపారు. అలాగే కార్యాలయాలు నేటిలా కాకుండా వాటి రూపురేఖలే పూర్తిగా మారిపోయే అవకాశం ఉందన్నారు. స్మార్ట్ వర్క్ చేసేవారు వీటిలో బాగా రాణిస్తారని.. అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రస్తుతం గోయెంకా చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ కావడంతో.. అనేక మంది స్పందిస్తున్నారు. తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. చాలా మంది నెటిజన్లు ఏఐ భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక నెటిజన్.. "ఏఐ ఉద్యోగాలను తగ్గిస్తుందని భయపడటం సరికాదు, అది కొత్త మార్గాలను తెరుస్తుంది" అని పేర్కొన్నారు. మరొకరు ఏఐ వల్ల అన్ని రంగాల్లో ఉత్పాదకత పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని అభిప్రాయపడ్డారు.వెంచర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లా లాంటి ప్రముఖులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏఐ ట్యూటర్ల రాకతో సాంప్రదాయ కాలేజ్ డిగ్రీలకు ప్రాముఖ్యత తగ్గుతుందని.. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా విద్య లభిస్తుందని ఆయన అంచనా వేశారు. మొత్తానికి భవిష్యత్ పని ప్రపంచంలో విజయం సాధించాలంటే ఏఐకి అనుగుణంగా మారడం మరియు కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం అత్యంత అవసరం అని ఈ అభిప్రాయాలు స్పష్టం చేస్తున్నాయి.

# ఎడ్యుకేషన్ హబ్ హాస్టల్స్ లో నెలకొన్న నీటి కొరత సమస్యను వెంటనే తీర్చాలి

**-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.**

ఈరోజు గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్ లో గల బాయ్స్ మరియు గర్ల్స్ హాస్టళ్లలో నెలకొన్న నీటి కొరతను వెంటనే తీర్చాలని మాజీ మంత్రి హరీష్ రావు గారి ఆదేశానుసారం ఈరోజు సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్ విద్య సంస్థలని తలపించేలా మంచి భవనాలు నిర్మించి నాణ్యమైన విద్య బోధన అందేలా ఇక్కడ గజ్వేల్ ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగింది అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు గత ప్రభుత్వం సమకూర్చడం జరిగింది అన్నారు. కానీ నేడు కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడ్డాక ఇక్కడ నెలకొన్న సమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా అయ్యారని వారు అనేక సమస్యలను



ఇక్కడ ఎదుర్కొంటున్నమని విద్యార్థులు వారి దృష్టికి సుకువచ్చారు .ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న ప్రధాన మైన సమస్యలు నీటి సమస్య ఉందని వెంటనే తీర్చాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ గారిని వెంటనే నీటి కొరత సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందని అన్నారు. అదే విదంగా స్ట్రీట్ లైట్స్ సమస్య ఉండగా మున్సిపల్ కమిషనర్ గారితో మాట్లాడి వెంటనే చొరవ చూపాలని విజ్ఞప్తి చేశామన్నారు.



నాణ్యమైన భోజనం అందేలా చూడాలని హాస్టల్ వార్డెన్స్ తో మాట్లాడడం జరిగింది .ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నేతలు రమేష్ గౌడ్ ఉమర్, మండల ప్రెసిడెంట్ పంగ మోహన్ బాబు, మాజీ డైరెక్టర్ ప్రవీణ్, వెంకటేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో డిల్లీలో జంతర్ మంతర్ వద్ద దర్నాలో పాల్గొన్న తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు

**ఆలిండియా కాంగ్రెస్ కమిటీకి,ముఖ్యమంత్రికి, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులకి,స్థానిక ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన డిగ్రీ కృష్ణ**

**-సామాన్యుడి అస్త్రం ఆగస్ట్ 07 తలకొండపల్లి ప్రతినిధి**

**భారత దేశ రాజధాని న్యూఢిల్లీ** లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కల్వకుర్తి నియోజకవర్గం పెద్దలు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ అజీమ్,డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు పేరుమండ్ల రమేష్, కల్వకుర్తి తాలూకా అసెంబ్లీ జర్నల్ సెక్రెటరీ నరేష్ ముదిరాజు తదితరులు ధర్నాలో పాల్గొన్నందుకు వారికి




మనస్ఫూర్తిగా సంఘీభావం తెలియజేస్తూ కల్వకుర్తి నియోజకవర్గం తరపున ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన డిగ్రీ కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ జర్నల్ సెక్రెటరీ ఆమనగల్లు, బ్లాక్ కాంగ్రెస్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# జనగామ కలెక్టరేట్ కార్యాలయం వద్ద గానుగుపాడు చీటకోడూరు బ్రిడ్జి వాగుపై వంతెన నిర్మాణానికి మద్దతుగా రిలే నిరాహార దీక్షలు

**జనగామ,ఆగస్టు 06 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** చీటకోడూర్ వాగుపై వంతెన నిర్మాణం పూర్తిచేయాలని డిమాండ్‌తో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో, యాసారపు కరుణాకర్ కి మద్దతుగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సంఘం తమ మద్దతు ప్రకటించింది ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్ మాట్లాడుతూ జనగామ మండలంలోని ఆరు గ్రామాలు రఘునాథపల్లి మండలంలోని నాలుగు గ్రామాల ప్రజలు చీటకోడూర్ వాగు మీదుగా జనగామ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. గత సంవత్సరంలొ భారీ వర్షాల కారణంగా వరద ఉప్పెన వల్ల ఉన్న వంతెన పూర్తిగా ధ్వంసమైంది. అప్పటి నుండి మూడు, నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ వంతెన నిర్మాణం ప్రారంభించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల రాకపోకలు, విద్యార్థుల ప్రయాణాలు, అత్యవసర పరిస్థితులు తీవ్రంగా



ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ తక్షణం స్పందించి వంతెన నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరుతూ తమ నిరసన కొనసాగుతున్నదని తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రజా యుద్దనౌక గద్దర్ కు కవులు కళాకారుల ఐక్యవేదిక ఘనంగా నివాళులు

**జనగామ,ఆగస్టు 06 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతి, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి జనగామ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సమావేశానికి వేదిక ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహించగా,కవులు కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జయశంకర్ సార్ అనేక పుస్తకాలు రాశారని, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేస్తూ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారన్నారు.జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినిపించిన పోరాట శీలి జయశంకర్ సార్ అన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కవులు కళాకారులు తీర్మానించారు.మలి దశ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద అనే గద్దర్ రాసి పాట ప్రజలను



ఉద్యమంలో పాల్గొనేలా చేసిందని అన్నారు. ప్రజా సమస్యలపై నాడు గద్దర్ కలం గళం నేటికి జనబాహుళ్యంలో నేటికి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి వేదిక అధ్యక్షులు జి.కృష్ణ, కోశాధికారి అయిలా సోమనర్సింహాచారి లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్,డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,గుండె కనకయ్య, గొలుసుల నర్సయ్య,బత్తిని అశోక్, కె.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లీ పాల వారోత్సవాలు

**సిద్దిపేట జిల్లా:-** గజ్వేల్ మండలంలోని శ్రీగిరిపల్లి గ్రామంలో అంగన్వాడి 1 సెంటర్లో తల్లిపాల అవగాహన వారోత్సవాలపై బుధవారం శ్రీగిరిపల్లి అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ టీచర్ సోమిరెడ్డి నిర్మల మాట్లాడుతూ,



గర్భిణీలు డెలివరీ అనంతరం పుట్టిన బిడ్డకు తల్లిపాలు కచ్చితంగా పట్టియాలని ఆ సమయంలో బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లిపాలలో ఎన్ని పోషకాలు ఉంటాయని బిడ్డకు ఎలాంటి రోగాల బారిన పడకుండా పాలు ఎంతో శ్రేష్టంగా ఉంటాయని బిడ్డ రోగనియంతన శక్తి కూడా పెంచుతుందని బిడ్డలకు తల్లిపాలు చాలా శ్రేష్టంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ తల్లిపాలే పట్టించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పద్మజ, రమా, నిరూప, ఆశ వర్కర్స్ మమత, కల్పన, మరియు గర్భిణీలు, బాలింతలు,పిల్లలు, పాల్గొన్నారు.

## నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**సిద్దిపేట జిల్లా** మర్కుక్ మండల కేంద్రంలో బుదవారం నవ వధువు సుష్మ వాహానికి పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించిన మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, ఈ సందర్భంగా నవ వధువు బంధువులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెంబర్తి లక్ష్మీ భాష,దంపతులు, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, వెంకటేశం, రాకం బాబు, కృష్ణ, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ అయోధ్య చారికి ఘన నివాళులు అర్పించిన అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం, ఆగష్టు 06 సామాన్యుడి అస్త్రం:** ఈ రోజు సూర్యాపేట ప్రధాన రహదారిపై దురదృష్టవశాత్తు మరణించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య చారి మృతదేహానికి వారి స్వగ్రామమైన రామానుజవరంకు తీసుకువెళ్తుండగా మార్గం మధ్యలో వారి పార్థివదానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించినా అశ్వాపురం మండల



బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, ఈదర సత్యనారాయణ, దైదా నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో మునగ ప్లాంటేషన్ ప్రారంభం

**అశ్వాపురం, ఆగష్టు 06 సామాన్యుడి అస్త్రం:** అశ్వాపురం మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో గొందిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మునగ ప్లాంటేషన్ కార్యక్రమానికి ఎంపీఓ ముత్యాలరావు హాజరై మొక్కలను నాటి ప్లాంటేషన్ ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాలలో 80 మునగ, 40 సీతాఫల మొక్కలను నాటారు. అనంతరం ఎంపీఓ





ముత్యాల రావు మాట్లాడుతూ మునగ మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని మునగ కాయలు, ఆకులు, పువ్వుల లలో పోషకాలు అధికంగా ఉంటాయని ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చందు, పంచాయతీ కార్యదర్శి మధు, ఏఎన్ఎం ప్రమీల, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లో జమ



**సామాన్యుడి అస్త్రం: కోనరావుపేట** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల మొదటి విడతలో భాగంగా బెస్ మెంట్ లెవెల్ వరకు1 లక్ష రూపాయలు లబ్ధిదారుల అకౌంట్ లో జమ చేశారు. గత పది సంవత్సరాలుగా ఎదురుచూడగా ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం లో నాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది అందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు ,వేములవాడ నియోజకవర్గగా ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు లబ్ధిదారులు దన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షుడు ఎక్కలదేవి శ్రీనివాస్, బైరగొని నందు గౌడ్, బైరగొని శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్, తిక్కల పోచయ్య, జంగం దయాకర్, ఎక్కల దేవి అనిల్ యాదవ్, ఎక్కల దేవిస్వామి యాదవ్, నేరెల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బిచ్చగాళ్ళు పొద్దెరగడు అన్నట్టు ఉంది కాంగ్రెస్ నాయకుల వ్యవహారం..

ఎవరికో పుట్టిన బిడ్డకు నేను పేరు పెడుతా, నేను ఎత్తుకుంట అంటే ఎట్లా..?

బీఆర్ఎస్ హయాంలో పెట్టిన ప్రొసీడింగ్స్ ఇప్పుడు తీసుకొని వచ్చి జబ్బలు చరిస్తే ఎట్లా సామీ..

కొంచం తెలుసుకొని మాట్లాడడం నేర్చుకోండి..

ఏదిపడితే అది మాట్లాడితే సహించేది లేదు..

షాద్ నగర్ ను ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారు..

మీడియా సమావేశం లో కాంగ్రెస్ నాయకులపై విరిచుకుపడ్డ బీఆర్ఎస్ నాయకులు..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** బీఆర్ఎస్ హయాంలో షాద్ నగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేపట్టిన అభివృద్ధి పనులు నియోజకవర్గ ప్రజలకు తెలుసునని బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు నటరాజ్, బచ్చలి నర్సింహా, కానుగు అనంతయ్య, పిల్లి శారద శేఖర్, యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్ నగర్ లో కాంగ్రెస్ నాయకుల వింతపోకడాలు చూస్తుంటే నవ్వాలో, ఏడ్వాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో 90% పనులు జరిగాయని ఇంకా కొన్ని పనులు పెండింగ్ ఉన్నందున వాటి కొరకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కి మొత్తం 37 కోట్లకు ప్రొసీడింగ్స్ పంపించారని అంతలోనే ఎలక్షన్స్ వచ్చాయని అన్నారు. తరువాత ఇదే ప్రొసీడింగ్స్ ను షాద్ నగర్ ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాంక్షన్ చేయించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభివృద్ధి పనులకు చేసిన శంకుస్థాపన లకు తిరిగి మళ్ళీ టెంకాయలు కొడుతున్నారని అన్నారు. మేము పంపిన ప్రొసీడింగ్స్ ను కొత్తగా చూపిస్తూ అదేదో వారే చేశారన్నటు భుజాలు ఎగురేస్తున్నారని మళ్ళీ మా నాయకులపైనే బట్ట కాల్చి పైన వేస్తున్నారని ఇది ఎంతవరకు సబబో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు మీరు రయ్ రయ్ మని తిరుగుతున్న రోడ్లు మా హయాంలో లోనే వేసినవేనని పది ఏండ్లలో చేసిన అభివృద్దేనని తెలుసుకోవాలన్నారు. ప్రతి వార్డులో కొంతమంది కాంగ్రెస్ ప్రైవేట్ సైన్యం టేపులు పట్టుకొని కొలుస్తున్నారని వెంట ఇంజనీర్లు కూడా లేరని వీరే టేపులతో కొలుస్తున్నారని ఇదెక్కడి పద్ధతి అని వార్డులలో ప్రజలు విస్తుపోతున్నారు. 11,12,13,14,15 వార్డులలో రండి మీకు ఎం అభివృద్ధి చేశామో చూయిస్తాము. 90% పనులు అయిపోయాయని కొద్దీ పనులు మాత్రమే ఉన్నాయని వాటి గురించి ప్రొసీడింగ్స్ పెట్టమని




తెలిపారు. అభివృద్ధి చేయండి మేము సహకరిస్తాం కానీ మేము చేసిన పనులను ఏమి కాలేదని చెప్పుకోవడం మేమే చేస్తున్నాం అని చెప్పుకోవడం ఎంతవరకు సబబు. కొత్త బిచ్చగాళ్ళు పొద్దెరగడు అన్నట్టు ఎవరికో పుట్టిన బిడ్డకీ నేను పేరు పెడుతా, నేను ముద్దు పెడుతా అంటే ఎట్లా, మీరు కొత్తగా నియోజకవర్గానికి ఏమి తీసుకొచ్చారో కొత్తగా ఎంత బడ్జెట్ తీసుకొచ్చారో చూపండని చెప్పారు. ప్రజలు అంత గమనిస్తున్నారని ఎవరు ఏమి చేశారో వాళ్లకు తెలుసని ఇప్పటికైనా అభివృద్ధి పై దృష్టి పెట్టండి అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సెలర్లు నటరాజ్, నర్సింహా కానుగు అనంతయ్య, పిల్లి శారద శేఖర్, యాదగిరి ఆకుల శ్రీను సలీం శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## (కానిస్టేబుల్ కుటుంబానికి రూ. కోటి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్.)




**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, దొనకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ యస్.బాల ఉగ్ర 2656)తేదీ:02.02.2025 న చిలకలూరి పేట జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ సంఘటనకు సంబంధించి కానిస్టేబుల్ కుటుంబానికి కందుకూరులోని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజి (ఆక్సిడెంటల్ డెత్ బెనిఫిట్స్) ద్వారా మంజూరైన రూ.కోటి రూపాయలు చెక్కును జిల్లా ఎస్పీ యస్.బాల ఉగ్ర సతీమణి మంజులాదేవికి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందజేశారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాక్సింగ్, ఆర్చరీ జిల్లాస్థాయి ఎంపికలు



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారుల ఆధ్వర్యంలో ఈ నెల 29 న వచ్చే హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జరుపుకోనే జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా జిల్లాస్థాయి బాక్సింగ్, ఆర్చరీ ఎంపికలను పరవాడ మండలం పి.ఎస్ బోనంగి లోని సంస్కృత గ్లోబల్ స్కూల్ నందు జరిగాయి. ఈ ఎంపికలకు సుమారుగా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు జోన్-1 శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు కలిపిన పోటీలలో పాల్గొంటరని అనకాపల్లి డి.ఎస్.డి.ఓ ఎల్. వి. రమణ తెలిపారు. ఈ పోటీలు నిర్వహించడం కోసం అన్ని సదుపాయాలు కల్పించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఈ పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, సీఈఓ
కె. నిశాంత్ ప్రారంభించారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ :



**సామాన్యుడు అస్త్రం ప్రతినిధి ఆగస్టు 6** కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్లు): ఆమనగల్లు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్లో ఉన్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి స్టేషన్ సిబ్బంది వర్తికల్ డ్యూటీ ల గురించి ఆర తీసి వచ్చే గ్రామపంచాయతీ ఎలక్షన్లో అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామాలలో సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానకిరామిరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేష్ యాదవ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల పోరాటంలో ముందుంటాం



**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :** విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేయడంలో ముందుంటామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రిషి అన్నారు. ఈ సందర్భంగా బుదవారం చందానగర్ టౌన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త కమీటీ లో చందానగర్ టౌన్ అధ్యక్షునిహ భూమయ్య కార్యదర్శిగా తరుణ్ ను నియమించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడడంలో ముందుండాలన్నారు. అలాగే యువత లో దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం సామాజిక సేవ కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఆయన సూచచారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ ప్రతినిధులు ఉన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## (బేస్తవారిపేట గా మధుసూదన్ రెడ్డి బాధ్యతలు)



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** ప్రకాశం జిల్లా,బేస్తవారిపేట మండలానికి నూతన -1గా మధుసూదన్ రెడ్డి నూతన బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మండల ఎంఈఓ -1గా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కంభం ఎంఈఓ సత్తార్ తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

## కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా.రజిత..



**సామాన్యుడి అస్త్రం: కోనరావుపేట** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డా. రజిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోనరావుపేటను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నేపథ్యంలో కేంద్రంలో తీసుకుంటున్న ముందు జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ స్థాయిలో ఫీవర్ సర్వే ర్వహించి ప్రతి ఇంటినీ సందర్శించి వివరాలు నమోదు చేయాలని, అలాగే డ్రై డే లు పకడ్బందీగా నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను స్వయంగా పరిశీలించిన డా.రజిత, సిబ్బంది పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అనిత, మండల వైద్యాధికారి డా. వేణుమాధవ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణమూర్తి, హెల్త్ అసిస్టెంట్ లింగం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజయోమింగి వైన్ షాప్ పైన చర్యలు ఎక్కడ

బెల్ట్ దందాలు జరుగుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

కేసు నమోదు చేశారా లేదా



**రాజమ్మంగిమండలం. సామాన్యుడు అస్త్రం** మండలంలో జడ్డంగి పలు ప్రాంతాల్లో రాజయోమింగి వైన్ షాప్ నుంచి అక్రమంగా మద్యం బెల్టుకు తరలింపు విషం పైన పూర్తి ఆధారాలతో పలు పత్రికలో ప్రచురించడం జరిగింది. దీనిపైన ఎంక్వయిరీ చేసే ఎటువంటి చర్యలు తీసుకున్నారు ఎక్సైజ్ అధికారులు పత్రిక ముఖంగా తెలియజేయాలని పలువురు కోరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం జీవో ప్రకారం అక్రమ మద్యం బెల్టులకు తరలిస్తే ఐదు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని ఇంత అక్రమ మద్యం బహిరంగనే పలు పత్రికలో వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఎంతవరకు స్పందించ లేనట్లు తెలుస్తోంది. రాజహామ్మంగి వైన్ షాపు బెల్ట్ షాపుల పైన ఎంత కేసు నమోదు చేశారని పత్రిక ముఖంగా విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

## రామకోటి రామరాజు సేవలు అమోఘం

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి

భద్రాచల తలంబ్రాలు అందుకున్న వెంకట్ రాంరెడ్డి దంపతులు



భద్రాచల రామయ్య తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను బుధవారం నాడు రెడ్డి జాగృతి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పాలకొల్లు వెంకట్ రాంరెడ్డి దంపతులకు భద్రాచల తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. భద్రాచల సీతారాముల కళ్యానానికి పెద్ద ఎత్తున గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మాకు భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అని రామకోటి రామరాజు సేవలు అమోఘం అని కొనియాడారు. భక్తి భావాన్ని ప్రతి వ్యక్తిలో పెంపొందించడం చాలా గొప్ప విషయం అన్నారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాంరెడ్డిలి

## బూర్గులలో ఘనంగా మైసమ్మ బోనాల వేడుక..

మైసమ్మకు నైవేద్యాల సమర్పణ ఆకట్టుకున్న మహిళల నృత్యలు..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహెూత్సవం బుధవారం ప్రారంభమైంది. శ్రావణ మాసం మొదటి వారంలో ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో మైసమ్మ బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన బోనాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరారు. యువకులు, డోలు వాయిద్యాలతో బోనం ఎత్తుకుని నృత్యాలు చేస్తూ ఉత్సాహం నింపారు. అమ్మవారికి బొట్టు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబం సభ్యుల సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# సమస్యల సుడిగండంలో గులాబీ దళపతి

-మొదటిపేజీ తరువాయి

కనిపిస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చూపిన దర్పం, ఆర్భాటం ప్రస్తుతం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా చేస్తున్నాయి. చంద్రబాబుతో విభేదించి తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాన్ని ఉరక లెత్తించి, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు చేసిన ప్రయత్నాలు, వేసిన ప్రణాళికలు, ఆచరించిన వ్యూహాలు ప్రత్యర్థి పార్టీలో నాయకత్వ లేమితో, అభిప్రాయ బేధాలు రెండోసారి తిరిగి ముఖ్యమంత్రి పదవి వరించేందుకు దోహదం చేశాయి. మొదటి ఐదేళ్లు చక్కగా పాలన అందించిన సర్కార్ రెండో టర్మ్ లో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది, అదే సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఊహించని రీతిలో అనూహ్య విజయంతో ఒక్కసారిగా కుప్పకూలిన పార్టీని ఏవిధంగా కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అపర చాణక్యుడు, రాజకీయ దురంధరుడు గా పిలువబడే కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. ఒకవైపు ఇంటిపోరు మరోవైపు పార్టీలో చెలరేగుతున్న ధిక్కారస్వరాలతో ఆయన మదన పడిపోతున్నారు ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఏర్పాటుచేసిన ఒక ఉద్యమ పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తూ ముందుకు అడుగు ముందుకు వెళ్తూ ఎన్నో జయాపజయాలను మూటగట్టుకుని ఎంతోమంది గొంగళి పురుగులను కౌగిలించుకొని, రాష్ట్ర సాధన ధ్యేయంగా అన్ని పార్టీలతో దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని 2010 డిసెంబర్ నవంబర్ 29 నుంచి నవంబర్ 29 ఏకంగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని పది రోజులపాటు రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి ఉద్యమాన్ని తన వైపుకు నిరంతర ఉద్యమ పోరాటంలో అలుపెరుగని నాయకునిగా పేరు పొందారు. రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థినీ ఊపిరిసల్పకుండా చేసే విద్యను ఔపోసన పట్టిన కేసీఆర్ తన్ను చుట్టుముట్టిన సమస్యలను ఎలా అధిగమిస్తారు అనే విషయమై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ కిం కర్తవ్యం



**నల్గొండ :** సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా, దానిని వ్యతిరేకిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేయడంతో వార్తలకెక్కుతున్నాడు. గతంలో రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ట్వీట్ లు మాత్రమే చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ కోమటిరెడ్డి బ్రదర్ చేసిన ట్వీట్ మళ్లీ చర్చకు దారితీసింది. దానికి కారణాలు ఏమైనా, రేవంత్ రెడ్డిని విమర్శించేందుకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదనే కోపమే అని అంటున్నారు.గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆయన తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ లో చేరిన ఆయనకు సమయం అనుకూలించలేదు. పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి కి అప్పగించిన తరువాత ఏకంగా అప్పటి ఇంచార్జి కి డబ్బులు ఇచ్చి ఆ పదవి కొనుక్కున్నాడని రేవంత్ పై చేసిన విమర్శ కాంగ్రెస్ పార్టీ లో కలకలం సృష్టించింది. అది మొదలు రేవంత్ రెడ్డిపై విరుచుకు పడడమే పనిగా పెట్టుకొని, ఎన్నికల వరకు రేవంత్ రెడ్డిపై విమర్శల పరంపర కొనసాగించాడు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా రేవంత్ రెడ్డి ఆయన చేసిన విమర్శలను పెద్దగా లెక్కచేయలేదు. తన లక్ష్యం వైపు మాత్రమే దూసుకెళ్లాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత సీఎం రేసులో సైతం తాను ఉన్నట్లు రాజ గోపాల్ రెడ్డి ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం కూడా తమవైపు చూస్తున్నారని కలలు కన్నాడు. కానీ అందుకు గ్రౌండ్ వర్క్ కూడా చేయని కోమటి బ్రదర్స్ ఆ పదవిని ఆశించడం. తమకు తామే మీడియా లో ప్రోజెక్ట్ చేసుకోవడం వరకే పరిమిత మయ్యారు. కానీ రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిని చేసిన తరువాత ఒక్కసారిగా ఆ మాయ నుంచి బయటికి వచ్చిన కోమటి బ్రదర్స్ తమ స్థానం ఏంటో తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడ్డ రాజగోపాల్ రెడ్డి కనీసం మంత్రి పదవి కూడా సాధించలేకపోవడం, అందుకు ఏవేవో కారణాలు తనకు తానే ఊహించుకొని, అనుచర గణానికి, స్నేహితులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆయనకు నిత్యం బాకా ఊదే కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులు పదేపదే మంత్రి పదవి విషయంలో ఆయన్ను ప్రశ్నించడం, ఆయన ఏదో ఈక్వేషన్లు చెప్పి తప్పించుకోవడం పరిపాటైంది. అధిష్టానంపై విశ్వాసం అంటూనే, రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం వ్యతిరేక ప్రభావం చూపుతుందని ఆలోచించకోవడంతో ఇంకా ఆయన అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోతున్నాడని అర్థమవుతుంది.ఏదో విధంగా ప్రతిదినం వార్తల్లో ఉండాలనే అలవాటుతో ప్రతీ విషయంపై స్పందించడం కూడా ఆయనకు అవకాశాలను దూరం చేస్తున్నాయని తెలుసుకోలేకపోతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్ ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ఎంతవరకు విశ్వాసంలో ఉన్నారు. అధినాయకత్వం విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు అనే విషయంలో అధిష్టానం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. వీటివల్ల పార్టీకి ఎంత లాభం, ఎంతవరకు నష్టం అనే విషయాలపై ఎప్పటికప్పుడు వారి కార్యకలాపాలను అధిష్టానం బేరీజు వేసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారు చేస్తున్న ప్రతీ కామెంట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మునుగోడు అభివృద్ధి కోసం మళ్లీ పదవి త్యాగానికైనా వెనుకాడనని, అవసరమైతే ఉప ఎన్నిక తెస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం చిమిర్యాల గ్రామంలో ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. 'వేల కోట్లు దోచుకునే వాళ్లకే పెద్ద పదవులు కావాలి, నేను అందరిలాగా పైరవీలు చేసి దోచుకునే వాడిని అయితే కాదు.గత ప్రభుత్వంలో 100 మంది ఎమ్మెల్యేలను మునుగోడు ప్రజల కాళ్లకాడికి తీసుకొచ్చిన చరిత్ర నాది. పదవి కంటే నాకు మునుగోడు ప్రజలే ముఖ్యం. నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడి, పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నించి పదవి త్యాగం చేశా. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు. కొందరు మంత్రి పదవి రాలేద ని మాట్లాడుతున్నానని అంటున్నారు.ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుంచి పోటీ చేసేవాడిని. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే ఇక్కడి నుంచి పోటీ చేశా. పదవుల కోసం నేను ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదు. నాకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమే. ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయను. రాజగోపాల్‌రెడ్డి మా ఎమ్మెల్యే అని మునుగోడు ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తా' అని వ్యాఖ్యనించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలో లో–వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉన్నదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంపైనా ఉందన్నారు. ఈ సందర్భంలో మౌనం వహించడం తప్ప గత్యంతరం లేదనే సత్యం తెలుసుకోవాలని ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

# రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్



**హైదరాబాద్ :** రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్‌ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏమేరకు ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది. అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్‌ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400?500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09 కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు. ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్‌కార్‌లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్‌లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి.వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్‌లో ఉన్నాయి. సికింద్రాబాద్?విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళ్లు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. ఈ రైళు పూర్తిగా ఏసీ బోగీలతో నడుస్తున్నప్పటికీ, సామాన్య ప్రయాణికులకు స్లీపర్, సెకండ్ సిటింగ్ వంటి సరసమైన ఎంపికలు ఎక్కువగా అవసరమవుతున్నాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం ఉంది. రద్దు ఛార్జీల రూపంలో రైల్వే రూ.698 కోట్లు సంపాదించినప్పటికీ, ఇది దీర్ఘకాలిక ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ తరహాలో దేశంలోనూ జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని మోదీ, అమిత్‌షా చెప్పి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**కేంద్రంపై విమర్శలు..**

బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్

-మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం" అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. "ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం" అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు.

## ఎంఎస్ఎంఈ రంగం
## సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రం

-మొదటిపేజీ తరువాయి

ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం, వరుసగా 85 ఎకరాలు మరియు 60 ఎకరాల్లో ఈ పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికివివరించారు. జాతీయ రహదారి 65 (హైదరాబాద్?విజయవాడ కారిడార్)కు సమీపంలో ఉండటంతో, వీటి భౌగోలిక స్థానం వ్యూహాత్మకంగా ఉంది. సమీప పట్టణాలు, రైల్వే నెట్వర్కు, పోర్టులతో అనుసంధానం ఉందనీ తెలిపారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ఆ ప్రాంత యువతకు, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ పార్కులు వివిధ తయారీ రంగాలకు అనుకూలంగా అభివృద్ధి చేయబడి, కనీసం 5,000 ప్రత్యక్ష మరియు 15,000 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించగలవనే అంచనాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో (మొత్తం 119) చిన్న స్థాయి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలతో కూడిన ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందనీ, ఈ పార్కులు, చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని అందించనున్నాయి అని కేంద్రమంత్రికి తెలిపారు. ఈ ఎంఎస్ఎంఈ పార్కుల్లో హాస్టళ్లు, కిచెన్లు, టాయిలెట్లు, టెస్టింగ్ సెంటర్లు, ఇతర సాధారణ వసతులు ఉంటాయి. వ్యాపార అభివృద్ధి, ఉత్పత్తి ఆవిష్కరణ, మార్కెట్ వ్యూహం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. మహిళా ప్రాధాన్యత గల సంస్థలకు ప్రోత్సాహంగా స్త్రీనిధి పథకం ద్వారా రుణాల మద్దతు కూడా ఇవ్వనున్నామని కేంద్రమంత్రికి వివరించారు. దీని ద్వారా మహిళల ఆధ్వర్యంలోని సంస్థలు బలోపేతం కావడంతోపాటు, జీవనోపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రస్తుతం ఎంఎస్ఎంఈ–అఆఖ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 25 ప్రాజెక్టులను కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ సహకారంతో అమలు చేస్తోంది. వీటిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు (అఈఅబ) ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్రం కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ మద్దతుతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పడానికి సంబంధిత పథకాల ద్వారా ఆర్థిక సహాయం కోరుతోంది. ఈ ప్రయోజనాత్మక కార్యక్రమాల ద్వారా భారతదేశం లక్ష్యంగా పెట్టుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామిగా నిలుస్తుందనే నమ్మకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి ఎదుట వ్యక్తం చేశారు.

## ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా



**హైదరాబాద్:** ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే అని విమర్శించారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్ధతు కరవైందని ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేశారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? చెప్పాలన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అన్నారు. ఎంతమంది బీసీలకు ఎంపీ సీట్లు ఇచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నించారు. మీరా.. బీసీల గురించి మాకు నీతులు చెప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత భాజపాదేనన్నారు. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్.. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు.

# దొరల కబంధహస్తాల్లో ఇంకెన్నాళ్లు బతుకుదాం

గజ్వేల్ లో...
గ్రూపులను ప్రోత్సహిస్తున్న మైనంపల్లి హన్మంతరావు
దొరలను తరిమేసే టైంలో మళ్లీ ప్రోత్సహిద్దామా...?
దొరల మోచేతి నీళ్లు ఇంకెన్ని రోజులు తాగుదాం...?
గజ్వేల్ నియోజకవర్గ దళితులు అర్థం చేసుకోండి...
దళితులను ప్రోత్సహిస్తున్న నర్సారెడ్డిపై
అట్రాసిటీ కేసు సిగ్గుచేటు
– వర్గల్ మండల మాజీ ఎంపీపీ మోహన్

గజ్వేల్ లో జరిగిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ లేని కొండపాక విజయకుమార్ వేదికపైకి వెళ్లి గొడవ సృష్టించగా, ఆయనపై కేసు నమోదు చేయాల్సిన పోలీసులు అందుకు భిన్నంగా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం సిగ్గుచేటని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ లో గ్రూపులను ప్రోత్సహిస్తున్న మైనపల్లి హన్మంతరావు వత్తడితో డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం గజ్వేల్ పట్టణంలో దళితులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు వెంకటస్వామి, కొడకండ్ల నర్సింలు, వీరేశం, అనిల్, అండాలమ్మ, శివులు తదితరులు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కెసిఆర్, హరీష్ రావు లాంటి దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ దళితులను ప్రోత్సహిస్తున్న నర్సారెడ్డిపై అక్రమంగా అట్రాసిటీ కేసు నమోదు చేయించడం సిగ్గుచేటని నిలదీశారు. ముఖ్యంగా వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు గజ్వేల్, కొండపాక, మార్కెట్ కమిటీలు, నాచగిరి పాలకమండలిలలో పలువురికి డైరెక్టర్ పదవులు కట్టబెట్టి దళితులకు సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. అయితే దీనిని జీర్ణించుకోలేని హన్మంత రావు, ప్రతాప్ రెడ్డిలకు అమ్ముడుపోయిన కొందరు దళితులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి లక్ష్యంగా విమర్శిస్తూ ప్రకటనలు ఇవ్వడం మన ఎదుగుదలను మనమే అడ్డుకున్నట్లు అవుతుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవు పలికారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కొండపాక విజయకుమార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీలో చేర్చి వారికి పావుగా వాడుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా నర్సారెడ్డిపై దళిత వ్యతిరేకి ముద్ర వేస్తుండడం తగదని, అయితే ఆయన వెంట ఎప్పుడూ దళితులు ఉంటారనే విషయాన్ని దొరలకు మద్దతు



పలుకుతున్న దళిత నేతలు గ్రహించాలని సూచించారు. దళిత జాతి అభ్యున్నతిని అడ్డుకుంటున్న నేతలకు తగిన బుద్ధి చెప్తామని, నర్సారెడ్డిపై నమోదైన అట్రాసిటీ కేసు వెంటనే ఉపసంహరించని పక్షంలో కొండపాక విజయ్ కుమార్ కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. స్వప్రయోజనాల కోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఆయన దుర్వినియోగం చేయడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఒత్తిడితో నర్సారెడ్డిపై అక్రమంగా నమోదు చేసిన అట్రాసిటీ కేసును పోలీసులు విరమించుకోని పక్షంలో పెద్ద ఎత్తున దళితులను సమీకరించి ఆందోళనలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి మహేందర్ శ్రీనివాస్ నాచారం టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ కొమ్ము మల్లికార్జున్ రత్నాకర్ బాబు తప్పు గణేష్ సుంకం సురేష్ కొడకల్లా బాలు దయల యాదగిరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది


పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ఆగష్టు 06 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలం సిపిఐ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బొల్లోజు అయోధ్య చారి ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం. పినపాక నియోజకవర్గం మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి. వారి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య ఇక లేరు అన్న విషయాన్ని





నమ్మలేకపోతున్నాను. అయోధ్యతో నాకు వ్యక్తిగతంగా చాలా అనుబంధం ఉంది ఆయన మరణం నన్ను తీవ్రంగా కలచి వేసింది ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా తట్టుకుని ముందుకు సాగాలని నా సానుభూతిని తెలియచేస్తున్నాను అని పినపాక నియోజకవర్గం



ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సంతాపాన్ని ప్రకటించారు.

# అస్తమించిన రాజకీయ శిఖరం

కామ్రేడ్ బొల్లోజు అయోధ్య
ఆయనే విప్లవ కెరటం, కమ్యూనిస్ట్ భీష్ముడు
పోరాటాల సారథి అండను కోల్పోయిన ఏజెన్సీ ప్రజలు
శోక సంద్రంలో అభిమాన గణం

**మణుగూరు, ఆగష్టు 06 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండలం భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు ఎర్రజెండా నీడలో పయనించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికీ, ఆదర్శాలకూ, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం మచ్చలేని మహానాయకుడు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా వెలిగారు. 78ఏళ్ళ జీవనగమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవసూరీడాయన, నేటి రాజకీయ చదరంగంలో పదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్థ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టుగా జీవించి కమ్యూనిస్టు యోధుడిగా కామ్రేడ్ అయోధ్య నిలిచారు. తన రాజకీయ ప్రయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలు గురైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమ్మున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు. పేదలకు భూములను పంచడంలో విశిష్ట పోరాటాలు నిర్వహించారు. నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐని బలోపేతం చేయటంలో కీలక పాత్రపోషించారు. దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో పీడిత జననేతగా వెలుగొందారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు తనదైన ముద్రతో ముక్కుసూటిగా అజాత శత్రువుగా, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడిగా పేరొందారు. అపార రాజకీయ అనుభవంతో పినపాక నియోజకవర్గంలో రాజకీయాలను శాసించారు. కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే లను గెలిపించడంలోను, పార్టీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి తన రాజకీయ చతురతతో ప్రత్యర్ధులని మట్టి కరిపించారు. కమ్యూనిస్టు రాజకీయాలలో భీష్మునిగా నిలిచారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా క్రమశిక్షణకు మారుపేరుగా ఎదిగారు. పేదలకు



భూపంపిణీ, అనేక ఉద్యమాల్లో ఆయన చురుగ్గా వ్యవహరించారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణంతో ఏజెన్సీ ప్రజలు పోరాటల సారథి అండను కోల్పోయారు అయోధ్య మరణవార్తతో మణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా సంఘాలు, నాయకులు శోకసంద్రంలో మునిగారు. వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు.

# దేశాన్ని అవహేళన చేయడం కాంగ్రెస్ కు కొత్తేమీ కాదు..

గుడ్డిగా వ్యతిరేకించడం కాంగ్రెస్ విధానం.
బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**ధర్మపురి ప్రతినిధి:- సామాన్యుడి అస్త్రం (ఆగస్టు 06)**పెగడపెల్లి:2022లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని అసత్య ప్రచారం చేసినా రాహుల్ గాంధీని విశ్వసనీయ ఆధారం ఏమైనా ఉందా అని నిజమైన భారతీయులు ఇలా మాట్లాడరని రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తే భారతీయతను ప్రశ్నించే హక్కు సుప్రీంకోర్టుకు లేదని ప్రియాంకవాద్రా చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్ విమర్శించారు.గాంధీ పేరు చెప్పుకునే సోనియా కుటుంబానికి భారతదేశం పట్ల భక్తి,గౌరవం,ప్రేమ లేదని రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన దేశాన్ని అవహేళన చేస్తూ మాట్లాడుతుంటాడని పార్లమెంటు సాక్షిగా శత్రు దేశాలను పొగడడము భారత రాజ్యాంగం ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘాన్ని దర్యాప్తు సంస్థలపై ప్రతిసారి విషయం కక్కడం రాహుల్ కు అలవాటైందని అన్నారు. కాంగ్రెస్ హయంలో 13వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను నాలుగవ స్థానానికి తీసుకువస్తే భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందని మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని అన్నారు.పహాల్గాంలో హిందువుల జరిగిన చర్యకు ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదేవ్ సైనిక చర్యను అనుమానించడం అంతే కాకుండా విదేశీ గడ్డపై ఎక్కడ అడుగుపెట్టిన భారతదేశాన్ని అవహేళన చేసుకుంటూ మాట్లాడడం హిందూ ధర్మంపై హిందూ దేవి దేవతలపై విషం చిమ్మడం హిందూ దేవుళ్ళు అయిన రాముడు చేతిలో బాణం శివుని చేతిలో త్రిశూలం హనుమాన్ చేతిలో గద కృష్ణుడు చేతిలో సుదర్శన చక్రం ఉందని హిందూ దేవి దేవతలు హింసవాదులని మాట్లాడి కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్, మైనారిటీ కమీషన్,వక్ఫ్ బోర్డు లేదని భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హయాంలోనే అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే స్వామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చొప్పించి ప్పించి అంబేద్కర్ గారిని అవమానపరిచి రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఇప్పుడు అదే రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ ఊరూరా తిరుగుతూ అసత్య ప్రచారాలు



చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని విమర్శించారు. ప్రజల సమస్యలపై మాట్లాడే హక్కు రాహుల్ కు ఉందని తమకు దేశ ప్రయోజనాలే ముఖ్యమని మాట్లాడుతున్న ఇండియా కూటమి నేతలు దేశ సార్వభౌమాధికారాన్ని కించపరిచే విధంగా రాహుల్ మాట్లాడితే సమర్థించుకోవడం సిగ్గుచేటని అన్నారు..

## తల్లి పాలతోనే పిల్లల ఆరోగ్యం మెరుగు అమృతం కన్నా అమ్మ పాలు మిన్న



**జనగామ,ఆగస్టు 06 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా గానుగుపహాడ్ గ్రామంలోని అంగన్వాడీ రెండో సెంటర్లో ఏర్పాటు చేసిన ఆగస్టు 1-7 వ తారీకు. వరకు తల్లిపాల వారోత్సవాలు జరగనున్నాయి అందులో భాగంగా పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అక్షరాభ్యాసాన్ని పిల్లలతో చేపించారు ఈ సందర్భంగా ఏఎన్ఎం శారద పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య క్షేమాల గురించి వివరించి చిన్నతనంలో పిల్లలకు తల్లిపాలు పాలను పట్టిస్తే అంత ఆరోగ్యంగా ఉంటారని అమ్మ పాలు అమృతం కన్నా మిన్న అని గర్భిణీ బాలింతలకు తెలియజేశారు అప్పుడే పుట్టిన బిడ్డకు ఆరు నెలల పాటు తల్లి సంరక్షణలో తల్లిపాలు దాగించడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచవచ్చు అన్నారు తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్య క్షేమాలు చూసుకోవడంతో పాటు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని పిలుపునిచ్చారు తీసుకునే ఆహారం ఎంత బాగుంటుందో అంత బాగా చదువు ఆరోగ్యంలో గాని పౌష్టికంగా ఉంటారని అన్నారు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దడిగ పద్మ, డాక్టర్ మహేష్ ఆశ వర్కర్ సునీత ఇందిరా గర్భిణీ బాలింతలు ప్రణీత లాస్య అనుష లాస్య నవ్య లక్ష్మి కృష్ణవేణి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆస్పత్రిలో అత్యవసర ఆపరేషన్ నిమిత్తం మహిళా మూర్తికి రక్తదానం



**జనగామ,ఆగస్టు 06 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా ఆస్పత్రిలో అత్యవసర ఆపరేషన్ నిమిత్తం మహిళా మూర్తికి రక్తదానం ఈ సందర్భంగా నగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రిలో మహిళామూర్తికి రెండు యూనిట్ల రక్తదానం చేసిన వడ్డేపల్లి సాయి పోచంపల్లి శివ వెంటనే స్పందించి జనగామ జిల్లా ఆస్పత్రి రక్తదానం చేశారు మానవత్వం నుంచి చాటుకున్నారు యువత ప్రతి ఒక్కరు ఇదేవిధంగా అత్యవసర సమయాల్లో జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్త నిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసి అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే ఉపయోగపడుతుందని ప్రజలు యువత స్వచ్ఛంద సంస్థలు కూడా కలిసి రావాలని ఈ సందర్భంగా ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి కొయ్యడ రవి అప్పు , బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## వాస్తు గణపతి దేవాలయంలో శ్రావణమాసం పూజలు.



**జనగామ,ఆగస్టు 06 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** వాస్తు గణపతి దేవాలయంలో శ్రావణమాసం పూజలు జనగామ జిల్లా కేంద్రంలోని వాస్తు గణపతి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారి కి నైవేద్యంగా సమర్పించిన తీర్థప్రసాదాలు భక్తులకి ఇవ్వడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో శివుడు, శ్రీకాంత్, స్వాతి, సంతోషిని పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ప్రారంభించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు

సీసీ కెమెరాల నిఘా నీడలో బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్త మాసాన్ పల్లి




**తేదీ: 06-ఆగష్టు-2025** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మక్త మాసన్ పల్లి గ్రామంలో శాంతం శ్రీకాంత్ తండ్రి కిష్టయ్య, అతని సహకారంతో గ్రామంలో (04) సీసీ కెమెరాలు ప్రధాన కూడళ్లలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు గజ్వేల్ ఏసిపి యం. నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, దాత శ్రీకాంత్, గ్రామ పెద్దలతో కలసి ప్రారంభించారు. ఏసిపి నరసింహులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన శ్రీకాంత్ ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపినారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు ఉండి పని చెయ్యని గ్రామాలలో, సిసి కెమెరాలు లేని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు మరియు రిపేర్ చేయడానికి డివిజన్ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అనుష్క శెట్టి 'ఘాటి'.. ట్రైలర్ వచ్చేసింది!

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన ఘాటి ట్రైలర్ చూస్తే గంజాయి నేపథ్యంలో ఈ కథను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. 'ఘాట్లలో గాటీలు ఉంటారు సార్' అనే డైలాగ్‌లో ట్రైలర్‌ను ప్రారంభించారు. ట్రైలర్ చూస్తే అనుష్క మరోసారి అరుంధతి తరహాలో రౌద్రంగా కనిపించింది. ట్రైలర్ చివర్లో 'సీతమ్మోరు లంక దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు గానీ' అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. కాగా.. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రటించారు. ఇప్పటికే పలుసార్లు వాయిదా పడిన ఈ సినిమా వచ్చేనెలలో థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీని తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాకు నాగవెల్లి విద్యాసాగర్ సంగీతమందిస్తున్నారు.

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త




# నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే



బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యలయం ముందుకు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విచారణ ముగిసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం కేసులో దాదాపు నాలుగున్నర గంటలపాటు విచారణ జరుగగా.. ఈ యాప్స్‌లో ప్రమోషన్స్‌లో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఈడీ విజయ్‌ను విచారించినట్లు సమాచారం. అయితే ఈ విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియా ముందుకు వచ్చి మాట్లాడాడు. బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే. గేమింగ్ యాప్‌కి, బెట్టింగ్ యాప్‌కి అసలు సంబంధమే లేదు. రెండు వేరు వేరు. గేమింగ్స్ యాప్స్ అనేవి కంప్లీట్‌గా లీగల్. సుప్రీం కోర్టుచే గుర్తించబడినవి. ఇవి టాక్స్ కడతాయి. జీఎస్టీ ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన %ూ%23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. దానికి సంబంధించిన ఒప్పందం వివరాలన్నీ ఈడీకి సమర్పించాను అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే ప్రకాష్ రాజ్‌ని ఈడీ విచారించగా, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మిలకు కూడా నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).

# 'వార్2' నుంచి పార్టీ సాంగ్ అప్‌డేట్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా ఈ సినిమాకు నిర్మిస్తుండగా.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేసిన సలామ్ అనాలి అనే పాట అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ పాటకు సంబంధించిన అప్‌డేట్‌ను రేపు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





# నాని అభిమానులు బీ రెడీ.. సర్‌ప్రైజ్ వచ్చేస్తోంది..!

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో ఉన్నారు. వరుస విజయాలతో జోరుగా దూసుకెళ్తున్న నాని, క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటూ తన రేంజ్‌ను మరింత పెంచుకుంటున్నాడు. రీసెంట్‌గా హిట్-3 తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నాని, ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లను ఖాతాలో వేసుకున్నాడు. దసరా తో మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్న నాని, తర్వాత హాయ్ నాన్న తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను మెప్పించాడు. ఆ వెంటనే వచ్చిన సరిపోదా శనివారం తో మరో సక్సెస్‌ను అందుకున్నాడు. ఇప్పుడు హిట్-3 తో వరుసగా నాలుగో విజయం సాధిస్తూ తన సత్తా చాటాడు. ప్రస్తుతం ప్యారడైజ్ అనే భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా, నాని కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 2026 మార్చి 26న విడుదలకు సిద్ధమవుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే లీక్ అయిన నాని లుక్‌కి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ సినిమాతో మరో హిట్ ఖాయమనే అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్ టైర్-2 హీరోలలో నాని ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచారు. బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తూ, వరుస హిట్స్‌తో తన మార్కెట్‌ను భారీగా పెంచుకున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లోనూ మిలియన్ డాలర్ క్లబ్‌ను పలుమార్లు తాకిన నాని, అక్కడ కూడా బలమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నాని సినిమాలకు "మినిమమ్ గ్యారంటీ" అనే ట్యాగ్ ఏర్పడినట్టు అయ్యింది. ఈ స్థాయికి నాని చేరినదానికి ప్రధాన కారణం అతని స్క్రిప్ట్ సెలెక్షన్. భావోద్వేగాలకు పెద్దపీట వేసే కథలు, కంటెంట్‌తో పాటు కమర్షియల్ అంశాలను కూడా సమతుల్యం చేస్తూ సినిమాలను ఎంచుకుంటున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పై అతిభారీ హైప్ క్రియేట్ అయింది. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆగస్టు 8న రిలీజ్ చేస్తున్నట్లో ఓ కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలియజేశారు. తుపాకుల రాజ్యంలో నాని ఎలాంటి విస్ఫోటం సృష్టించి ఆ రాజ్యానికి మకుటం లేని మహారాజుగా ఎదుగుతాడా.. అనే విధంగా ఈ కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ తీర్చిదిద్దడం విశేషం.. ఈ చిత్రంలో రాఘవ్ జుయాల్, సోనాలీ కులకర్ణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

# నడిపిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్




**సిద్ధిపేట :** సిద్ధిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌సిద్ధిపేట పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది వాహనదారులకు సిద్ధిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ కౌన్సెలింగ్ నిర్వహించిన సిద్ధిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓవర్ స్పీడ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో వీడియో ద్వారా మందుబాబులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు మరియు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 35 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాపం.. రజిత...





**హైదరాబాద్ :** అతి మంచితనం ఎంతటి కీడు చేస్తుందో వివరించే సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. రోగి మీద జాలిపడిన ఓ సైకాలజిస్ట్.. అతడితో పరిచయం పెంచుకుంది. స్నేహం చేసింది. చివరకు అతడిని ప్రేమించింది. తల్లిదండ్రులకు తన ప్రేమ విషయం చెప్పింది. కానీ వారు అతడిని చేసుకునేందుకు అనుమతించలేదు. కష్టపడి తల్లిదండ్రులను ఒప్పించింది. చివరకు పెద్దల అంగీకారంతో ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వివాహం తర్వాత తన ప్రేమతో అతడిని మార్చుకోవచ్చని అనుకుంది. కానీ ఇదేమైనా సినిమానా.. కాదు కదా. పెళ్లైన కొన్నాళ్లకే ఆమెకు వాస్తవం తెలిసింది. అతడిని మార్చుకోవడం సంగతి పక్కకు పెడితే.. వేధింపులు భరించలేక సదరు సైకాలిజస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఈవిషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మానసిక రోగి జీవితాన్ని బాగు చేసి.. తనను భద్రంగా చూసుకునే జీవిత భాగస్వామిగా మార్చుకోవాలని భావించి.. ప్రేమించి.. అతడిని పెళ్లి చేసుకున్న ఓ సైకాలజిస్ట్.. చివరకు అతడి వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సనత్‌నగర్ జెక్ కాలనీలో నివాసముండే ఎస్ఐ నర్సింహగౌడ్ కుమార్తె రజిత(33) సైకాలజీ చేసింది. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఆమెకు బంజారాహిల్స్‌లోని ఓ మానసిక ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న.. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన ఆగు రోహిత్(33) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈక్రమంలో రోహిత్ తనను తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నని రజితతో పరిచయం చేసుకున్నాడు. అది కాస్త స్నేహం.. ఆపై ప్రేమగా మారింది. ఈ క్రమంలో రోహిత్ ప్రవర్తన చూసిన రజిత..అతడు తనను నిజంగానే ప్రేమిస్తున్నాడని భ్రమ పడింది. ఆమె కూడా అతడిని ప్రేమించసాగింది. పైగా మానసిక పరిస్థితి సరిగా లేని రోహిత్‌ను తన ప్రేమతో మార్చుకోవాలని భావించింది. అతడిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న రజిత తన ప్రేమ గురించి తల్లిదండ్రులకు తెలిపిందిఅయితే రోహిత్ గురించి తెలుసుకున్న రజిత తల్లిదండ్రులు.. వారి పెళ్లికి అంగీకరించలేదు. కానీ రజిత పట్టుబట్టి తన తల్లిదండ్రులను ఒప్పించి.. రోహిత్‌ను వివాహం చేసుకుంది. ప్రేమించిన వాడినే భర్తగా పొందడంతో ఇక తన జీవితం సంతోషంగా సాగిపోతుందని రజిత కలలు కనసాగింది. కానీ ఆమె ఆశలు, కలలు అన్నీ చెదిరిపోయాయి. పెళ్లైన కొన్నాళ్లకే రోహిత్ తన అసలు రంగు బయటపెట్టాడు.ప్రారంభంలో తనను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పరిచయం చేసుకున్న రోహిత్.. వివాహం తర్వాత మాత్రం జల్సాలు చేస్తూ.. పని చేయకుండా గడిపేవాడు. తన ఖర్చుల కోసం రజిత జీతం డబ్బులు లాక్కునేవాడు. ఆమె నగరంలోని ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్లో చైల్డ్ సైకాలజిస్ట్‌గా పనిచేసేవారు. చెడు అలవాట్లు మానుకోవాల్సిందిగా రజిత అనేక సార్లు చెప్పినా.. రోహిత్‌లో మార్పు రాలేదు.దీనికి తోడు రోహిత్ తల్లిదండ్రులు, అతడి సోదరుడు కలిసి రజితను వేధించేవారు. డబ్బులు ఇవ్వకపోతే ఆమెని కొట్టేవారు. రోహిత్ వేధింపులు భరించలేక.. జులై 16న రజిత నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. కానీ అదృష్టవశాత్తు ఆమెని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ప్రమాదం తప్పింది. కానీ రజిత ఆలోచన మాత్రం మారలేదు. జులై నెలలోనే మరోసారి ఆత్మహత్యాయత్నం చేసింది. జులై 28న బాత్రూమ్ కిటికీ నుంచి కిందకు దూకింది. క్రమంలో రజిత తలకు తీవ్ర గాయాలు కావడంతో.. వెంటనే చికిత్స నిమిత్తం ఆమెని అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రజితను పరీక్షించిన వైద్యులు.. ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మానసిక రోగిని మార్చాలనుకుని ప్రేమ వివాహం చేసుకున్న రజిత.. చివరికు ప్రేమించిన వాడి వేధింపులు భరించలేక.. ఆత్మహత్య చేసుకోవడం ప్రతి ఒక్కరిని కన్నీరు పెట్టిస్తుంది

# 80 ఫేక్ సరోగసిలు.. నమ్రత కథ చాలా ఉంది



**హైదరాబాద్ :** సంతాన సాఫల్యం ముసుగులో అడ్డగోలు సంపాదనకు తెగించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కథ క్లయిమాక్స్‌కు చేరినట్టే ఉంది. గత వారంలో అరెస్టయిన డాక్టర్ నమ్రత కస్టడీ ముగియడంతో కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే? నాలుగురోజుల కస్టడీలో సృష్టి గ్యాంగ్‌నుంచి కీలక సమాచారాన్ని రాబట్టారు పోలీసులు..డాక్టర్ నమ్రత, విశాఖ సృష్టి కేంద్రం మేనేజర్ కళ్యాణి, ఏజెంట్‌గా వ్యవహరించిన మరో నిందితురాలు సంతోషి ముగ్గురినీ నార్త్‌జోన్ కార్యాలయంలో ఒకేచోట ఉంచి ప్రశ్నించారు. మొదట్లో అంత ఈజీగా నోరు మెదపలేదు. కీలక నిందితురాలు డాక్టర్ నమ్రతకు గతంలో జైలుకు వెళ్లి వచ్చిన అనుభవం ఉంది గనుక.. పోలీసుల దగ్గర తెలివితేటలు ప్రదర్శించినట్టు తెలుస్తోంది. కానీ.. పోలీసులు తాము సేకరించిన ఆధారాల్ని చూపించి, తమదైన స్టయిల్‌లో ఇంటరాగేట్ చేయడంతో చేసిందంతా కక్కేశారు నిందితులు.. దాదాపు 80 ఫేక్ సరోగసీ కేసులు చేసినట్టు.. ఒక్కొక్కరి దగ్గర 20 నుంచి 30 లక్షలు దండుకున్నట్టు ఒప్పుకున్నారు డాక్టర్ నమ్రత. ఈ దందాలో తమకు సహకరించిన అనస్థీషియా డాక్టర్ సదానందమ్‌కు భారీ నజరానా ఇచ్చినట్టు, సబ్ ఏజెంట్లకు కమిషన్ ఇచ్చినట్టు కూడా కస్టడీలో అంగీకరించారామె. అసోమ్, బిహార్, ముంబై, రాజస్థాన్ నుంచి పసికందుల్ని కొనుగోలు చేసి చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డారట. ఇంతా చేసి.. విశాఖలో నమోదైన కేసులో హైదరాబాద్‌లో ఏంటి హడావిడి అంటూ కొత్త వాదన తీసుకొచ్చారు డాక్టర్ నమ్రత.సంతానలేమితో బాధపడుతూ ఎఎఈ కోసం వచ్చినవారిని మాయమాటలతో సరోగసీకి ఒప్పించి లక్షల్లో డబ్బు దండుకోవడం సృష్టి మేజిక్‌లో ఫస్ట్ స్టెప్. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి, ఏజెంట్ల సహకారంతో పేద మహిళల్ని ఉచ్చులోకి దింపడం సెకండ్ స్టెప్. విశాఖ, విజయవాడకు తరలించి వారికి పుట్టిన చిన్నారులను సరోగసీ పేరుతో వేరే దంపతులకు కట్టబెట్టడం.. ఇది మూడో స్టెప్. మీరిచ్చిన బిడ్డ తమ బిడ్డ కాదని ఎవరైనా ఎదురు తిరిగితే బెదిరించి భయపెట్టడం ఏజెంట్ కళ్యాణి డ్యూటీ అట.అటు.. సృష్టి మాయతో దగాపడ్డ మిగతా దంపతులు కూడా క్యూ కడుతున్నారు. ట్రీట్‌మెంట్ హిస్టరీ, రిపోర్టులు, నగదు బదిలీ వివరాలతో కంప్లయింట్స్ ఇస్తున్నారు. సాక్షుల సంఖ్య పెరగడంతో, కొత్తగా లభించిన ఆధారాల ద్వారా దర్యాప్తు మరింత లోతుగా జరిగి సృష్టి డొంక ఇంకా కదిలే అవకాశముంది. ఇప్పటిదాకా సృష్టి కేసుకు సంబంధించి 12 మంది అరెస్టయ్యారు. 6 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సూత్రధారి, ప్రధాన పాత్రధారి డా. నమ్రత చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. కస్టడీలో ఉన్న మిగతా నిందితులు కళ్యాణి, ధనశ్రీ సంతోషి విచారణ ముగుస్తుంది. మొత్తానికి అమూల్యమైన మాతృత్వంతో చెలగాటం ఆడిన సృష్టికర్తలకు సినిమా కనిపిస్తోందిప్పుడు.–

# బ్రహ్మంగారి మాటలు నిజమవుతున్నాయా...



**ఖమ్మం :** బ్రహ్మంగారి కాలజ్ఞానం అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారుండరు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి.. ఎప్పుడు పుట్టారన్న దానికి స్పష్టమైన ఆధారాలు లేవు కానీ, 8 ఏళ్లు వచ్చేసరికి వీర బ్రహ్మేంద్రస్వామికి అపారమైన జ్ఞానం సంపాదించుకున్నారు. ఆధ్యాత్మికత చింతన కలిగిన ఆయన.. జ్ఞానసముపార్జన కోసం దేశ సంచారం చేశారు. ఇక ఆ తర్వాత భవిష్యత్‌లో ఏం జరగబోతుందో తాళపత్ర గ్రంథాల్లో రచించారు. ఆయన చెప్పిన వాటిల్లో చాలా వరకు నిజమవుతున్నాయి. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ వింత వెలుగులోకి వచ్చింది.ఇదో వింత.. స్థానికులు ఆశ్చర్యంగా చూస్తున్నారు.. దీంతో బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమవుతుందా..అనే చర్చ జరుగుతోంది. ప్రపంచ వినాశనం నిజమేనా.. కలిపురుషుడు జన్మించడం సాధ్యమా.. నాటినుండి ఒక్కొక్కటి నిజమవుతూ వస్తుంది. కొన్ని సంఘటనలు వింత గా, ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.. చింతమొక్క తనంతట తాను తిరుగుతూ సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది.. అసలు ఏమి జరుగుతుందా అని స్థానికులు చింత మొక్క వద్దకు వచ్చి వింతగా చూస్తున్నారు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ సీతారాంపురం ాఅ కాలనిలో జొన్నలగడ్డ వెంకటమ్మ అనే గృహిణి ఉదయం లేచి వాకిలి ఊడుస్తూ.. ఓ చింతమొక్క కదలడం గమనించింది. మొక్క ప్రక్కన ఏమైనా క్రిమి కీటకాలు విష సర్పాలు ఉన్నాయా అని భర్త మస్తాన్ ను పిలిచింది. భార్యాభర్తలు ఇరువురు ఆ చుట్టూ ప్రక్కల చూసి శుభ్రం చేసి చూశారు. చాలా సేపు ఏమి జరిగిందా అని గమనించారు.. కీటకాలు కనిపించకపోగా చింత మొక్క తనంతట తాను తిరుగుతూ.. విస్తుపోయే విధంగా కనిపించింది. ఈ విషయం ఈ నోటా.. ఆ నోటా ఊరంతా పాకింది. దీంతో గ్రామస్తులందరూ తిరుగుతున్న చింత మొక్కను చూడటానికి ఎగబడ్డారు. భారీగా తరలివచ్చిన ఇరుగుపొరుగు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎలాంటి వింత అని.. బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైందని స్థానికులు అంటున్నారు.

## అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్:** కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు. సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవిన్యూ, అశ్విని తానాజీ వాకాడే స్థానిక సంస్థలు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నలకదొడ్డి. దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది




**కర్నూలు :** నలకదొడ్డి దేవనబండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఆగస్టు 14 వరకు ఇవ్వడం జరిగింది రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది గా తెలియజేయడమైనది అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరి పంట నమోదు చేసుకోవాలి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉన్నది కావున అందరూ రైతులు కావలసినవారు ఉపయోగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు పత్తి కంది ఆముదం వేరుశనగ జొన్న సజ్జ రాగి కుర్ర ఉల్లి టమాట మొదలగు పంటలను సాగు చేయడం జరిగినది పత్తి పంట పొలాల లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పత్తి పంటలో గులాబీ రంగు పురుగు మరియు పచ్చ దోమ తెల్ల దోమ మొదలగు రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు ఎకరానికి పసుపు నీలిరంగు బట్టలను అజయ్ 20 నుంచి 30 అమర్చుకోవాలి దీనివలన పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చును లేదా పత్తి పంటలో ఎకరంనకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను అమర్చుకోవాలిపత్తి పంటలో పచ్చ దోమ రెక్కలతో పిల్ల దోమ రెక్కలు లేకుండా ఆకుపచ్చ రంగులో ఉంటాయి పెద్ద దోమ ముందు రెక్కలు నల్లటి మచ్చగా ఉంటుంది పెద్ద దోమలు అడ్డంగా నడుస్తూ ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పిలుస్తూ ఉంటున్నాయి ఇవి ఆశించిన మొక్కల ఆకులు చివర పసుపు పచ్చగా మారి క్రమేపి ఎర్రగబడి చివరకు ఆకులు ముడుచుకుపోతాయని చెప్పడం జరిగింది పచ్చ దోమ ఎక్కువైతే పైరులు పెరుగుదల క్షీణించి మొక్కలు రాక దిగుబడి తగ్గుతుంది దీని నివారణకి ఆస్పెట్ 1.5 గ్రాములు లేదా ఇమిడా క్లోత్రేడ్ 0.3 గ్రాములు లేదా టయామితాక్సిన్ 0.3 గ్రాములు లేదా ఫ్లోనికామైడ్ 0.3 గ్రాములు లేదా పెన్యంతురాన్ 1.25 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

## రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తున్నారా లేక ప్రభుత్వం తరపున ఇస్తున్నారా?

**రంగారెడ్డి :** దమ్ము ధైర్యం ఉంటే ప్రోటోకాల్ పాటిస్తూ కార్యక్రమాలు చేయాలని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ ఉల్లంఘించిన విషయంలో మంత్రి శ్రీధర్ బాబుపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్ అయ్యారు. కేవలం స్థానిక సంస్థలు వస్తున్నాయని వాళ్లిచ్చే 1700 రేషన్ కార్డులకు ఇంత డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజాపాలన అంటే పోలీసులను పెట్టుకొని కార్యక్రమాలు చేయడమా అని ప్రశ్నించారు.